రాగం :     తాళం :     గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు     సంగీతం : కె. రామాచారి

# 8. అన్నిరూపములు

ప|| అన్నిరూపములు నీవై వెలిగే అఖిలాండేశ్వరి – ఈశ్వరీ !
ఆశ్రితజన సంరక్షిణివని – నిను ఆశ్రయించితిమి కావగదే ||అన్ని||

చ||1 పర్వదినములివి – ప్రసన్నమతివై వరములమితముగ వర్షించీ
భక్తజనుల పరిపాలన చేయగ మంచి తరుణమని ఎంచితిమీ ||అన్ని||

చ||2 ఆది శక్తివని – అపరాజితవని వేదమంత్ర సమ్మోదివనీ
నెరనమ్మితిమిక అరమరసేయక కరుణనేలవే కపర్దినీ ||అన్ని||

చ||3 సన్నుతించితిమి చనువున ఇక మా విన్నపముల వినిపించితిమీ
నిన్నువినా ఇలదిక్కెవరే – ఆ పన్నుల మొరనాలింపగదే – ||అన్ని||